విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 26, జూన్ 2024 — 8 పేజీలు

అంగన్వాడీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు

విశాలాంధ్ర-రాయచోటి: గత ప్రభుత్వంలో అంగన్వాడీల సమ్మె ఆందోళనల్లో సీపీఐ, ఏఐటీయూసీ అంగన్వాడీలపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు టిడిపి కూటమి ప్రభుత్వం తక్షణమే ఎత్తివేసి,సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు కోరారు. అంగన్వాడీలమీద పెట్టిన కేసుకు సంబంధించి మంగళవారం సీపీఐ, ఏఐటీయూసీ అంగ న్వాడీలు వాయిదాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరం చడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని -2లో

ఎన్నికల నిర్వహణలో అధికారుల..

చేతివాటం

- కోటి రూ,, నిధులు స్వాహా.!
- ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు బేఖాతరు ..!
- లబోదిబోమంటున్న సిబ్బంది..!
- రెమ్యూనరేషన్‌కు క్రింది స్థాయి సిబ్బంది వేడుకోలు..!

విశాలాంధ్ర - అట్లూరు /బద్వేలు:
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ . పార్లమెంటు ఎన్నికలు నిర్వహణ కొరకు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక నిధులు కేటాయించడం అందరికీ తెలిసిన విషయమే. అందులో భాగంగా కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని 7 మండలాల -2లో

ప్రజలకు నిత్యవసర వస్తువులు పక్కాగా

పంపిణీ చేయాలి

- అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

: జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ -8లో

నిధులు దుర్వినియోగంపై

విచారణ !

చిలమకూరు పంచాయతీలో అవకతవకలు

ఎమ్మెల్యే 'ఆది' జోక్యంతో కదలిన యంత్రాంగం

రికార్డులు పరిశీలన సిబ్బంది విధులపై ఆరా

-2లో



విశాలాంధ్రకు 72వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

విశాలాంధ్ర తిరుపతి ఎడిషన్ మేనేజర్ శ్రీ డి. సుబ్బరాయుడు గారికి, మా జిల్లా బ్యూరో శ్రీ పి. రామసుబ్బారెడ్డి గారికి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రస్తుతం అన్నమయ్యజిల్లా పీలేరు నియోజకవర్గంలోని ఆయా మండలాల విశాలాంధ్ర విలేకరులకు, పీలేరు ప్రముఖులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, కార్మిక వర్గాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరున విశాలాంధ్ర అభిమానుల శుభాకాంక్షలు. అక్షర పోరాట పత్రిక విశాలాంధ్రకు ప్రత్యేక అభినందనలు.

విశాలాంధ్ర అభిమానులు
పీలేరు, అన్నమయ్యజిల్లా

ఆర్థిక నేర చరిత్ర జగన్‌రెడ్డిదే..

-నిబంధనలకు విరుద్ధంగా వైసిపి కార్యాలయాల నిర్మాణం

- గండిక్షేత్రంలో అక్రమాలపైనా విచారణ - టిడిపి కార్యకర్తలను వేధించిన వారి భరతం పడతాం

అక్రమార్కులకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి హెచ్చరిక

-4లో

నిధులు దుర్వినియోగంపై విచారణ !

చిలమకూరు పంచాయతీలో అవకతవకలు- ఎమ్మెల్యే 'ఆది' జోక్యంతో కదలిన యంత్రాంగం

రికార్డులు పరిశీలన- సిబ్బంది విధులపై ఆరా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న అవకత వకలపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయి విచారణకు నడుం బిగించింది. అందులో భాగంగా మంగళ వారం కడప, జమ్మలమడుగు డీఎల్‌పీలు మస్తాన్‌వల్లి, విజయభాస్కర్‌తో పాటు రాజుపాలెం, బికోడూరు వీఆర్‌డిలు షాకీర్‌అలీఖాన్, హరికృష్ణయాదవ్ ఇక్కడికి చేరుకొని విచారణ ప్రారంభించారు. స్థానిక ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్ ఫిర్యాదుపై ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించిన నేపథ్యంలో ఈ అధికారుల బృందం విచారణకు శ్రీకారం చుట్టింది. గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం, అవకతవకల పనులపై అధికారులు విచారించారు. అలాగే పంచాయతీ పంపు ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ నిజానికి మరొకరితో (పంచాయతీ స్వీపర్) సదరు పని చేయిస్తూ ఉన్నతాధికారి వలె, వైకాపా నాయకుడి వలె అప్పటి ప్రజాప్రతినిధితో సఖ్యతగా వ్యవహరించే వారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ అంశాలపై ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్ పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదు. పంపు ఆపరేటర్ వ్యవహారం, నిధుల దుర్వినియోగం, అవకతవకలపై నవీన్‌కుమార్ ఉద్యమమే చేసినట్లు చెప్పవచ్చు. తాజాగా ప్రభుత్వం మారడంతో స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి జోక్యంతో విచారణకు శ్రీకారం జరిగింది. కాగా విచారణలో సదరు స్వీపర్ తానే పంపు ఆపరేటర్‌గా గత 16ఏళ్లుగా వ్యవహరిస్తున్నట్లు అధికారుల ఎదుట అంగీకరించినట్లు సమాచారం. సదరు ప్రజాప్రతినిధులు కూడా తమ హయాంలో పంపు ఆపరేటర్‌కు వేతనాలు చెల్లిస్తూ వస్తున్నామని వివరించినట్లు తెలిసింది.

విచారణ అధికారులకు వినతి: గ్రామ పంచాయతీలో 2008 జనవరి నుండి 2024 మార్చి వరకు జరిగిన వివిధ అభివృద్ధి పనులపై వివరాలు అందజేయాలని ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్ విచారణ అధికారులకు ఓ వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్లు, మురుగుకాలువల నిర్మాణం, నీటి సరఫరాకు ఉద్దేశించిన నూతన మోటార్ల కొనుగోలుకు ఎంత ఖర్చు చేశారో తెలపాలని కోరారు. గ్రామ సమీపంలోని ఐసీఎల్ సిమెంటు పరిశ్రమ కాలనీలోని ఇళ్లకు సంబంధించి పన్ను బకాయిలు ఏ మేరకు అందాయో తెలపాలని నిరుపయోగ సామాగ్రి విక్రయించడం ద్వారా ఎంత మొత్తం గ్రామ పంచాయతీకి జమ అయిందో తెలపాలని ఆ వినతిపత్రంలో కోరారు.

పుష్పగిరి మాన్యంలో స్థంభాల ఏర్పాటు

ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి లోని వేంపల్లె రోడ్డు పుష్పగిరి మాన్యం కాలనీలో అవసర మైన విద్యుత్ స్థం భాల ఏర్పాటుకు శ్రీకారం జరిగింది. సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డిలు వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. స్థంభాల ఏర్పాటు ద్వారా ఆ ప్రాంతానికి మెరుగైన విద్యుత్ సౌకర్యం దక్కినట్లు అయింది. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదినారా యణరెడ్డి, ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డిలు కృషి చేయడం పట్ల స్థానిక బీజేపీ నాయకులు మల్లు గోపాల్‌రెడ్డితో పాటు కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

బేకరీ యజమానికి జరిమానా

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణ పరిధిలోని సిద్దు వాటం రోడ్డు లో గల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రాజు బేకరీ లో మున్సిపాలిటీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం బర్తడే సందర్భంగా రాజు బేకరీలో కేక్ కొనుగోలు చేయడం జరిగింది. ఇంటికి వెళ్లి కేకు కట్ చేయడానికి చూడగా నాసిరకంగా బూజు పట్టి ఉండటంతోమున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేశారు కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ బి లక్ష్మీనారాయణ వార్డు శానిటరీ సెక్రెటరీ సిబ్బంది బేకరీలో తనిఖీలునిర్వహించారు. నాసిరకం తినుబండరాల ఉండటంతో బేకరీ యజమానికి 1000 అపరాధరుసం విధించి ఇలాంటి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బిటెక్ రవి సహాయాన్ని మరువలేను

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి తనకు చేసిన సాయాన్ని ఎన్నటికీ మరువలేనని విద్యుత్ సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటరు శివసాగర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వేముల కొత్తపల్లి సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా వర్క్ చేస్తున్నానన్నారు. 2019 ఎలక్షన్ల తర్వాత వైసిపి గవర్నమెంట్‌లో నన్ను వేంపల్లి జడ్పిటిసి రవికుమార్ రెడ్డి రాజకీయ కక్షతో జాబ్ నుండి తొలగించారన్నారు. అప్పట్లో ఈ విషయము బీటెక్ రవి అన్న గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మన గవర్న మెంట్ వచ్చాక నీకు నీ జాబు తప్పకుండా ఇప్పిస్తానని హామీనిచ్చా రన్నారు. అన్న మాట ప్రకారం ఈరోజు మన గవర్నమెంట్ వచ్చాక నా జాబ్ నాకు ఇప్పించారన్నారు. బీటెక్ రవికి నా కుటుంబ సభ్యుల అందరమూ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియ చేసుకుం టున్నామని తెలిపారు. నాకోసం పోరాడిన వేంపల్లి మండల ఇన్చార్జి రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ మునిరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి గిడ్డంగి వారి పల్లి మల్లంగిసుధాకర్ రెడ్డి, గిడ్డంగి వారి పల్లి గ్రామస్తులైన ముల్లంగి గోపాల్ రెడ్డి వెంకటనారాయణ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో అధికారుల చేతివాటం

(మొదటి పేజీ తరువాయి) నందు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల వ్యయం కొరకు సుమారు 1 కోటి 80 లక్షలు రూపాయలు ఎలక్షన్ కమిషన్ మంజూరు చేసినట్లుగా తెలుస్తుంది. ఇందులో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్. డిప్యూటీ తాహశీల్దార్. లు చేతివాటం చూపించి నిధులు స్వాహా చేసినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు అలుపు లేకుండా ఎన్నికల సమయంలో విధులు నిర్వహించామని మాకు ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్.టి.ఎ.డి.ఎ.లు ఇవ్వలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డ్యూటీ చార్జర్. డ్యూటీ ఆర్డర్ కాపీలు . మౌలిక ఆదేశాలు ఇచ్చారని నియోజకవర్గంలోని ఆరు మండలాల రెవెన్యూ సిబ్బంది. కిందిస్థాయి ఉద్యోగులతో బద్వేల్ కేంద్రంతోపాటు జిల్లా కేంద్రమైన కడప కలెక్టరేట్ నందు కూడా ఈవీఎం ల వద్ద రాత్రింబవళ్లు రోజుల తరబడి కష్టించి. శ్రమించారు. వీరికి కనీసం రవాణా బత్యం కూడా చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గం అని చెప్పడంలో సందేహం లేదు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది సొంత ఖర్చులతో విధులు నిర్వహించారు. ప్రత్యేకించి ఈఎన్నికల నిధులకు ఆడిట్ ఉండదనే నిర్లక్ష్యంతోనే చేతివాటం ప్రదర్శించినట్లుగా తెలుస్తోంది.అలాగే సామాగ్రి కొనుగోలు విషయంలో కూడా భారీ ఎత్తున అవినీతికి పాల్పడినట్లుగా తెలుస్తుంది. ఇటీవల జరిగిన ఎన్నికలే కాదు గతంలో జరిగిన ఎన్నికల నందు కూడా ఓ ఎన్నికల నిర్వహణ అధికారి అయిన ఓ డిప్యూటీ తాహశీల్దార్ దీర్ఘకాలికంగా ఇక్కడే తిష్ట వేసి ఎన్నికల విధులు నిర్వహిస్తున్నందున ఈ అవినీతికి అవకాశం ఏర్పడింది. ఈయన స్థానికుడు. గత ఎన్నికల్లో కూడా ఎన్నికలు విధులు నిర్వహించిన సిబ్బందికి రెమ్యూనరేషన్ ఇవ్వకుండా ఉద్యోగులకు శఠగోపం పెట్టారు. ఈయన వ్యవహార శైలి ఓ ప్రత్యేకం. కావున ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఎన్నికల విధులు నిర్వహించిన అన్ని స్థాయి ఉద్యోగులకు రెమ్యూనరేషన్ తక్షణం చెల్లించాలని. ఎన్నికల నిర్వహణకు అయినటువంటి సామాగ్రి కొనుగోల బిల్లుల విషయంలో పూర్తిస్థాయి విచారణ జరపాలని అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి,ఎన్నికల విధులు నిర్వహించిన ఎఫ్.ఎస్. టి, ఎస్.. టి, వి ఎస్ టి, వి వి టి, టీంలు వారి కి ఎలాంటి భృతి చెల్లించలేదని విశాలాంధ్ర విలేకరి దృష్టికి రావడంతో అధికారులు అయిన బద్వేల్ తహశీల్దార్. డిప్యూటీ తాహశీల్దార్ వారిని వివరణ కోరగా ఆర్.ఓ. గారిని సంప్రదించాలని ఉచిత సలహా ఇచ్చారు, ఆర్.ఓ. స్థానిక ఆర్.డి.ఓ. అయినందున కిందిస్థాయి ఉద్యోగుల రెమ్యూనిరేషన్ అడిగేందుకు జంకుతున్నట్లుగా తెలుస్తుంది. ఈ విషయమై జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వారి వివరణకై ప్రయత్నించగా అందుబాటు కాలేదు.

30న నెలనెలా సీమ సాహిత్యం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 133వ సదస్సును ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి. రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు. ఈ 133వ సదస్సులో 'రాయలసీమ నదీ సాహిత్యం' (రెండవ ప్రసంగం) అనే అంశంపై గ్రౌండ్ వాటర్ అండ్ వాటర్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ విశ్రాంత సంచాలకులు ఎ.వరప్రసాద రావు ప్రసంగిస్తారన్నారు.

సచివాలయంలో మలేరియా వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర- బద్వేలు : గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణదేవరాయ నగర్ వార్డు సచివాలయంలో మలేరియా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరూ మలేరియా పై అవగాహన కలిగి ఉండాలని దోమల అభివృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫ్రైడే డ్రై డే ప్రతి శుక్రవారం పాటించాలని దోమల లార్వా నియంత్రణ చేసినట్లయితే దోమల ఉండవచ్చు అన్ని రకాల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదుడువాపు జ్వరం మొదలగు వ్యాధులను నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ గురయ్యా హెచ్ ఎస్ శివరామిరెడ్డి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన అమీర్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం పార్టీ జాతీ య నాయకులు. హెచ్ఆర్‌డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు. వి ఎస్ అమీర్ బాబు . మంగళ వారం విజయ వాడలోని సచివాలయంలో హెచ్ఆర్ డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా బాధ్యత లు స్వీకరించిన వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి. ఆయనను శాలువా వేసిసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

(మొదటి పేజీ తరువాయి) అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయకుండా మోసం చేసిందని ఫలితంగా వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయిందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి టిడిపి అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని చంద్రబాబు నాయుడు, లోకేష్ హామీ ఇచ్చారని హామీలు అమలు చేసి అంగన్వాడీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కో కన్వీనర్ సరోజమ్మ, అనురాధ, జాతీయ లంబాడీ హక్కుల సంఘం నాయకులు శంకర్ నాయక్, ఏఐటీయూసీ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 02/ఇఇ/ఆర్‌డబ్ల్యుఎస్/ కెడిపి/ 2024-25 తేది: 25-06-2024

వైఎస్ఆర్ జిల్లా యందు 40.00 లక్షల అంచనా విలువ గల NRUM గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 01 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 29.06.2024 టెండరు స్వీకరణకు చివరి తేది: 03.07.2024 మ॥ 3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, కడప డివిజన్, కడప

రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టే

మిట్స్ ప్రిన్సిపాల్ యువరాజ్

విశాలాంధ్ర-మదనపల్లి : రక్తదానం ప్రాణదానంతో మానమని మిట్స్ ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. మంగళవారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాల నందు ఎన్టీఆర్ ట్రస్ట్ తిరుపతి వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్త దానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసరం అన్నారు. దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం ఉందన్నారు. కానీ అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తుండడానికి పలు కారణాలు ఉండొచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిపి ఎంతో ఆసక్తితో 60 మంది రక్త దానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న చౌదరి, డాక్టర్ బద్రి, ఎన్టీఆర్ ట్రస్ట్ డాక్టర్ చెన్నయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- రామ సముద్రం: స్థానిక చెక్‌పోస్టు కూడలిలోని బాబా రెడ్డి కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు డాక్టర్ వెంకటాచలం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రోగాలకు 300 మందిపైగా రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు ఆయన తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు మాత్రలు పంపిణీ చేసినట్లు చెప్పారు. డాక్టర్ వెంకటాచలం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఉచితంగా సేవ చేయాలనే సంకల్పంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరం సద్వినియోగం కావడంపై ఆనందం వ్యక్తం చేశారు.

నారా లోకేష్‌కు మాధవి రెడ్డి, వాసు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం పార్టీ జాతీయ నాయకులు. హెచ్ఆర్డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి కడప నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి లు. మంగళవారం విజయవాడలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర - వల్లూరు : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యాన్ని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ప్రతి తరగతి విద్యార్థులతో పరిచయం చేసుకొని ఈ సంవత్సరం న్యూ జాయినింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఉపాధ్యాయిని విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లిల్లెమ్మ, ఎంఈఓ పుత్త విజయా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎస్టీయు భవన్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేను ఎస్టియు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులు గౌరవంగా తలెత్తుకునేలా బతికే విధంగా చేసి వారికి అన్నివేళలా అండగా ఉంటానని అన్నారు. ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో గౌరవం అని, వారిని కించపరిచే విధంగా చేయడమే కాకుండా వారిని అన్ని విధాలుగా అవమానాలు పాలు చేసిన గత ప్రభుత్వాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు గద్దెదించారన్నారు. ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు మాట్లాడుతూ జీవో 117ను రద్దు చేయాలని, తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ స్కూళ్లకే పరిమితం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు, ఉర్దూ మాధ్య మాలను కొనసాగించాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషకు ఎస్టీయూ నాయకుల విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. కూటమి ప్రభుత్వం జీవో 117ను రద్దుచేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగు వేయాలని, దానికి అనుగుణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దు చేసి ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పాత పద్ధతిలో కొనసా గించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నర్సింహారెడ్డి మాట్లాడుతూ వీలైనంత వేగంగా కోర్టు కేసులకు ఆస్కారం లేకుండా మెగా డీఎస్సీలో నియామకాలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి, అవసరం లేని యాప్లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ మహమ్మద్ ఖాన్, గంటామోహన్, పోకల. మధుసూదన, కడియాల మురళి, రాజారెడ్డి, ఆర్.వి. రమణ, శేఖర్ రెడ్డి, రమేష్ బాబు, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, నాగరాజు, మిట్ట పల్లి సుధాకర్ రెడ్డి, అన్వర్, సాదాత్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వల్లూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని బి.హేమలతకు తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి ట్రస్ట్ తరపున 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం విద్యార్థినికి ఉపాధ్యాయులు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సి. వి సురేంద్ర మాట్లాడుతూ వల్లూరు మండలం లింగయ్య పల్లి గ్రామానికి చెందిన బి.హేమలత పేద కుటుంబానికి చెందిన అమ్మాయి ఉన్నత చదువులు చదవటానికి ఆర్థిక స్తోమత సరిగా లేనందున తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ సంప్రదించగా వారు ప్రతి సంవత్సరము విద్యార్థినికి కొంత అమౌంట్ ఆర్థిక సహాయం చేస్తున్నారు. విద్యార్థిని చారిటబుల్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపింది. ట్రస్ట్ సభ్యులు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ప్రసాద్, విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.

బొల్లి మచ్చలు అంటు వ్యాధి కాదు

విశాలాంధ్ర-కడప : బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఒకరికి సంక్రమించే అంటూ వ్యాధి కాదని జిజిహెచ్ (రిమ్స్) డెర్మటాలజి విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ విటిలిగో డే (బొల్లి మచ్చ దినోత్సవం) సందర్భంగా కడప జిజిహెచ్ లోని చర్మ వ్యాధుల (డెర్మటాలజీ) విభాగంలో సంబంధిత హెచ్.ఓ.డి. డా. పెంచలయ్య ఆధ్వర్యంలో.. బొల్లి మచ్చలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఇంకొకరికి సంక్రమించే జబ్బు కాదని, వంశపారపర్యంగా కూడా వచ్చే వ్యాధి రాదని, వివాహానికి బొల్లి వ్యాధి ఎలాంటి అడ్డుకాదని వివరించారు. బొల్లి మచ్చల వలన ఒక వ్యక్తి శారీరక, మానసిక సౌందర్యంపై ఎలాంటి ప్రభావం ఉంటోబోదన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే చర్మవ్యాధుల నిపుణుల పర్యవేక్షణలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. కావట్టి తెల్ల మచ్చలు, బొల్లితో ఉన్న వారి పట్ల వివక్షతను చూపకుండా.. సమాజంలో అందరితో సమానంగా ఆదరించాలన్నారు. వారిని అందరితో కలివిడిగా ఉండేలా మానసిక ధైర్యాన్నిచ్చి చికిత్స చేయించేందుకు సహకరించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో డెర్మటాలజీ విభాగం వైద్యులు డా. సుభాషిణి, డా. నరోత్తమరెడ్డి, డా. శిరీష, డా. జ్యోతి, డా. శ్రవణ్ కుమార్ రెడ్డి, పిజి వైద్యులు, మిగతా వైదులు తదితరులు పాల్గొని ప్రజాల్లో అవగాహన పెంపొందించారు.

స్వచ్ఛ పీలేరు చేయడమే లక్ష్యం:సర్పంచ్

విశాలాంధ్ర- పీలేరు :స్వచ్ఛ పీలేరు చేయడమే లక్ష్మమని పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ తెలిపారు.పీలేరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మురికి కాలువలను పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ పరిశీలించరు.ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన రహదారిలో బస్సులు లోపలికి వెళ్లే మార్గంలో మురికి కాలువ బ్లాక్ అయ్యి మురికినీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలకు మరియు వాహనాలకు ఇబ్బందికరంగా మారడంతో పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ సమస్యను పరిశీలించి వెంటనే ప్రజల సౌకర్యార్థము వాహనాల సౌకర్యార్థము మురికి కాలువ మరమ్మత్తులు త్వరలోనే ప్రారంభిస్తామని మరియు మురికి కాలువ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌పై

దాడికి యత్నించింది టీడీపీ నేతలే

దాడి ఘటనపై స్పందించిన ఎస్పీ

దాడికి పాల్పడ్డ టీడీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

విశాలాంధ్ర- మదనపల్లి: గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌పై సోమవారం రాత్రి కొందరు టీడీపీ నేతలు దాడికి యత్నించడాన్ని అడ్డుకున్న అక్కడి ఎస్ఐ2 శ్రీనివాసులు నాయక్, హెడ్ కానిస్టేబుల్ వేణుపై దాడి చేశారు. సోమవారం రాత్రి జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ కృష్ణారావు స్పందించారు. ఎస్పీ ఆదేశాలతో అమిలేపల్లికి చెందిన టిడిపి నాయకులు ద్వారక, ప్రకాష్, సాగర్, రామకృష్ణ, మల్లేశ్వర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. గుర్రంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమిలేపల్లికి చెందిన ఓ వ్యక్తిని ఘర్షణ పడ్డాడని తీసుకొచ్చిన ఎస్ఐ2 శ్రీనివాసులు నాయక్, హెడ్ కానిస్టేబుల్ వేణు పై కోపంతో స్టేషన్ కు వచ్చి గొడవపడ్డ విషయం తెలిసిందే . అదే సమయంలో స్టేషన్ వద్ద ఉన్న వైసిపి ఎంపీపీ ని చూసి అతనిపైన దాడికి యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకోగా ఎస్ఐ 2, హెడ్ కానిస్టేబుల్‌పై దాడి చేశారు. ఎస్సై నాగార్జున రెడ్డిని వివరణ కోరగా ఎస్సై టు శ్రీనివాసులు నాయక్, హెడ్ కానిస్టేబుల్ వేణు పోలీస్ కార్యాలయంలో విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్థిక నేర చరిత్ర జగన్‌రెడ్డిదే..

నిబంధనలకు విరుద్ధంగా వైసిపి కార్యాలయాల నిర్మాణం- వైసీపీతో అంటకాగిన అధికారులని వదిలిపెట్టం

గండిక్షేత్రంలో అక్రమాలపైనా విచారణ - టిడిపి కార్యకర్తలను వేధించిన వారి భరతం పడతాం

అక్రమార్కులకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-పులివెందుల: అతి పెద్ద ఆర్థిక నేర చరిత్ర కలిగిన నేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డేనని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన వైసీపీ కార్యాలయాలను అధికారులు కూల్చివేస్తున్నారన్నారు. వైసీపీతో అంటకాగిన ఏ ఒక్క అధికారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అలాగే ఈ ఐదేళ్ల పాలనలో గండి క్షేత్రంలో చోటు చేసుకున్న అక్రమాలపై కూడా విచారణ జరిపిస్తామని వెల్లడించారు. అదేవిధంగా టిడిపి నాయకులను కార్యకర్తలను అభిమానులను వేధించి హింసించిన వారి భరతం పడతామని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తుంటే వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేక టిడిపి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రాంకీ సంస్థ పేరిట అయోధ్య రామిరెడ్డి స్థలాలను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వాటిలో రెండెకరాలు 33 సంవత్సరాలకు ఏడాదికి వెయ్యి రూపాయలు చొప్పున లీజు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారని ధ్వజమెత్తారు. ఆ స్థలంలో అక్రమంగా వైసీపీ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా టిడిపి ప్రభుత్వం ఏర్పడక ముందే అధికారులు నోటీసులు జారీ చేసినా వైసిపి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ఈ అక్రమ నిర్మాణాల విషయాన్ని కోర్టు కూడా తప్పు పట్టిందన్నారు. 2004-2009 మధ్యకాలంలో క్విడ్ ప్రో కో జరిగిందని ఆరోపించారు. పులివెందుల పట్టణములో పాడా నిధుల అవకతవకలపై విచారణ జరిపిస్తామన్నారు. ఇందులో కోట్లాది రూపాయలు చేతులు మారాయన్నారు. ఈ విషయమై గతంలో తాము సాక్షాదారాలతో జిల్లాస్థాయి అధికారులకు వివరించినా వారు ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింహాద్రిపురం ఎస్సై కూడా తమపార్టీ కార్యకర్తలను అనేక విధాలుగా హింసకు గురి చేశారని ఆరోపించారు. అధికారం చేపట్టినప్పటికీ వేంపల్లి ఎస్సై ఆగడాలకు అంతులేకుండా పోయిందన్నారు. వైసిపి పాలనలో చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమన్నారు అలాగే కొంతమంది అధికారులు మాత్రం చట్ట పరిధిలో వ్యవహరించారని వారిపట్ల కొంతవరకు సానుకూలంగా స్పందిస్తామన్నారు. పులివెందులలో జగనన్న కాలనీలో జరిగిన ఇళ్ల నిర్మాణ పనుల్లో 50శాతం మంది అనర్హులుగా ఉన్నారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో పాడ ఆధ్వర్యంలో అన్ని అభివృద్ధి పనులు అవినీతి జరిగిందని, కానీ ఆడిటింగ్ వాళ్లకు అనుకూలమైన మహిళా అధికారితో ఆడిట్ చేయించారని తెలిపారు. టీడీపీ పాలనలో అంచనాలకు మించి పులివెందుల ప్రాంతాన్ని నలుదిశలా అభివృద్ధి చేసి చూస్తామని, 2029 ఎన్నికలల్లో టీడీపీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో 20 ఏళ్లు అధికారం

- సూపర్ సిక్స్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

:మండల ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 20 సంవత్సరాలు మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో పరిపాలన కొనసాగుతుందని ప్రజల సమస్యలపై సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ విద్యాశాఖ ఐటీ రంగ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్ లోప్రజల సమస్యలపై పరిష్కారం చేయడం వైసిపి వారు చూసి జ్ఞానోదయం తెచ్చుకోవాలని వైకాపా ప్రభుత్వంలో ఎప్పుడైనా కూడా మీరు ఇలా చేశారా అని తెలుగుదేశం పార్టీ అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య తన నివాసంలో ఒక ప్రకటన లోతెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చెప్పిన వాగ్దానం మహిళలను గౌరవించే విధంగా ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని త్వరలో ఆ హామీ కూడా నెరవేరిచే విధంగా కసరత్తు ప్రారంభమైందని తెలియజేశారు. వైకాపా ప్రభుత్వంలో మద్యం సేవించిన వారందరూ అనారోగ్యం పాలు అయిపోయారని పేదవాని జీవితాలతో ఆడుకున్న వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు చిరస్థాయిగా భూస్థాపితం చేశారని ఆయన అన్నారు. కూటమి చెప్పిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలుఅమలుపరచుటకై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆర్థిక పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు.

ఎమెర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయం:బిజెపి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రజాస్వామ్య దేశంలో ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయం అని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లిన జనసంఘ్ నాయకుడు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డిని మంగళవారం వేంపల్లిలో ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఏమర్జెన్సీ విధించి నేటికీ 49 సంవత్సరాలు అయిన సందర్భంగా భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌరుల కనీస హక్కులను కాలరాస్తూ నాటి ప్రధాని ఇందిరా గాంధీ 1975 జూన్ 25 సాయంత్రం దేశంలో ఎమెర్జెన్సీ విధించిందన్నారు. ఈ ఎమెర్జెన్సీ దాదాపు 21 నెలల పాటు కొనసాగి 1977 మార్చి 21 వరకు అమల్లో ఉందన్నారు.. ఆ కాలంలో ప్రజాస్వామ్యవాదులెందరినో నాటి ప్రభుత్వం జైల్లో పెట్టిందని తెలిపారు. ప్రజల ప్రాథమిక స్వేచ్ఛను కబళించి, వారి మానవ హక్కులను తుంగలో తొక్కిందని, ప్రసార మాధ్యమాల గొంతు నొక్కడంతోపాటు రాజకీయ ప్రత్యర్థులను, పాత్రికేయులను జైల్లలో పెట్టారని వెల్లడించారు. తమ హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారన్నారు. దేశం పోలీసు రాజ్యంగా మారిందన్నారు. నాటి కాంగ్రెస్ దురాగతాలను నేటి తరానికి తెలియజేసి ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని చాటేందుకే జూన్ 25న ప్రజాస్వామికవాదులు 'ఎమెర్జెన్సీ వ్యతిరేక దినం'గా పాటిస్తున్నారన్నారు. ఎమెర్జెన్సీ కాలంలో బయటకు కనపడని అమానవీయ అణచివేత ఘటనలు ఎన్నో జరిగాయన్నారు ,ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడిన వారందరికీ జోహార్లు. తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామ చంద్రా రెడ్డి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సూస్వా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్ , మునగాల ప్రసాద్ రెడ్డి, చరణ్, జనసేన నాయకులు రామకృష్ణ, మనోజ్,మల్లికార్జున, శివ,నాగేష్ శివ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు సైఫెనోత్రిన్ పిచికారి

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుచుపల్లె లో జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆధ్వర్యంలో మంగళవారం దోమల నివారణ కోసం సైఫెనోత్రిన్ పిచికారి చేసినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు.వ్యందర్భంగా నిర్వహించచడ మైనది. జిల్లా మలేరియా అధికారి మనోరమ మట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా. బోదకాలు, మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు దోమల ద్వారా వస్తాయని దోమల వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు, డ్రై డే పాటించు విధానము: మన ఇంటిలోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్లు పెట్టును దోమ గుడ్ల నుండి లార్వా నుండి దోమగా మారుటకు 10 రోజుల సమయం పట్టునని లార్వా దోమగా మారక ముందే 7వ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయపీచుతో బాగా శుభ్రపరచి, కడిగి ఆరబెట్టాలన్నారు. బాగా ఆరబెట్టిన తర్వాత నీటిని నింపు కొలన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ మనం సాధారణంగా ప్రతి శుక్రవారం ఇంటిని శుభ్రపరచు కుంటామని అందులో భాగంగా పైన తెల్పిన విధంగా వార మునకు ఒకసారి తొట్లు, బావులు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చున్నారు. ఇది ఖర్చు లేని విధానం. సులభముగా చేసుకొన వచ్చునని తెలిపారు. ఎటువంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండ దన్నారు. ఊరిలో అందరూ ఒకేరోజు డ్రైడేని పాటించిన డెంగ్యూ, మలేరియా జ్వరలను సమర్థవంతంగా అరికట్ట వచ్చున్నా రు.ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ. అధికారి శంకర్ రెడ్డి సి. హెచ్. ఓ. రమణమ్మ. హెల్త్ ఎడ్యుకేటర్. మల్లయ్య మంజుల, గంగా గౌరి, సునీత పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి: వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డిలు డిమాండ్ చేశారు. ఆ మేరకు వారు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో డిప్యూటీ డీఈఓ కృష్ణప్పకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ విధివిధానాలను తుంగలో తొక్కుతూ విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారన్నారు. అంతేకాకుండా విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు , స్కూల్ డ్రెస్ రకరకాల పేరుతో ఫీజులు వసూళ్లు చేయడం చాలా దారుణమన్నారు. వీటిని నియంత్రించే అధికారులు బహుదూరంలో ఉండటంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వసూళ్లపై విచారించాలని కోరారు. విచారణలో అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు రుజువైతే అటువంటి విద్యాసంస్థలపై పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల నాయకులు తో కలిసి ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే నిర్వహణ క్షేత్ర స్థాయిలో జరగాలి

విశాలాంధ్ర-పులివెందుల: క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే నిర్వహణ క్షేత్ర స్థాయిలో జరగాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి ఆవరణలో సామాజిక వైద్యశాస్త్ర విభాగము, పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గత నెలరోజులుగా దపాలు వారీగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై పులివెందుల ప్రాంతం లోని ప్రాథమిక, పట్టణ ప్రాథమిక వైద్యాశాలల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, సి హెచ్ ఓ, ఎన్ఎంలకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ అనంతరం ప్రజల్లో కాన్సర్ పై క్షేత్ర స్థాయిలో సర్వే జరపాలని, కాన్సర్ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త లు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలని, అలాగే సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామ, వార్డ్ ప్రజల్లో ఎప్పటికప్పుడు దోమల నివారణకు తగు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వే కి వెళ్ళినప్పుడు మీ పరిధిలోని గ్రామ, వార్డ్ ప్రజలకు ఈ ప్రాణాంతక మహమ్మారి కాన్సర్ బారిన పడిన పడకుండా, సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన శిక్షణ తీసుకొంటున్న సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా నటేష్, నోడల్ ఆఫీసర్ డా కేశవ కుమార్ పాల్గొన్నారు.

భూసార పరీక్ష - నేలకు శ్రీరామ రక్ష

విశాలాంధ్ర-లింగాల: భూసార పరీక్ష నేలకు శ్రీరామ రక్ష అని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి అన్నారు. లింగాలలో మంగళవారం భూసార పరీక్ష కోసం సేకరిస్తున్న మట్టి నమూనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేసే సమయానికి ముందు రైతులు భూసార పరీక్షలు నిర్వహించు కుని అందుకు అనుగుణంగా ఎరువులను ఉపయోగించుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. లింగాల మండలానికి సంబంధించి 630 మట్టి నమూనాలను సేకరించే విధంగా లక్ష్యం నిర్దేశించామన్నారు. రైతులు కూడా భూసార పరీక్షలు నిర్వహించుకునేందుకు ఆయన కోరారు. రైతు భరోసా కేంద్రాలలో సిబ్బంది రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి రమేష్, ఏఈఓ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు చేయూతనివ్వండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు చేయూత నివ్వాలని డి సి ఓ సుభాషిని అన్నారు. స్థానిక నేక్ నామ్ కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని ప్రఖ్యాతిగాంచిన వివిధ జిల్లాల కాటన్, పట్టు వస్త్రాలతో పాటు టై డై చీరలు, సీకో చీరలు ధర్మవరం, గద్వాల, ఉప్పాడ, పోచంపల్లి పట్టు చీరలు, మంగళగిరి డ్రెస్ మెటీరియల్, షర్ట్స్, కలంకారీ వస్త్రాలు తదితర వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వస్త్ర ప్రదర్శనలో ఉత్పత్తి ధరలకే అమ్మకం జరుపబడునని తెలిపారు. జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ పరిషత్ ప్రాంతంలో పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు చేనేత ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు చేయూత నివ్వాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి వో అహమ్మద్, కృష్ణ,ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఒర్సు వీరభాస్కర, నారాయణమ్మ, వనిత, శేషగిరిరావు, డ్వాక్రా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు లోని కొత్త ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. ఆమె కొత్త ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఆర్టీసీ బస్టాండ్ సమస్యల పైన స్థానిక ఆర్టీసీ కంట్రోలర్ శివారెడ్డిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణి కులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వారి అభిప్రాయం మేరకు దశలవారీగా అన్ని సౌక ర్యాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. బస్టాండ్ అభివృద్ధికి సంబంధిత రాష్ట్ర మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించ దానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ఒక పర్యాయం ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మె ల్యే అరవ శ్రీధర్ కలసి మంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిం దన్నారు.మంత్రి కూడా సానుకూలంగా స్పందించారన్నారు. ఆర్టీసి బస్టాండ్ పరిశీలన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ స్ఫూర్తితో రాజంపేట అభివృద్ధికి కృషి

మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన: చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర - రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు, మంత్రి వర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో రాజంపేట పార్లమెంట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతోందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మంగళవారం ఉండవల్లిలో మంగళగిరి ఎమ్మెల్యే, విద్యాశాఖ మరియు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను తన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని నారా లోకేష్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టడంతో రాజంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తూ, అటు కార్యకర్తలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాజంపేట పార్లమెంట్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో యువతకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించేం దుకు రానున్న రోజుల్లో కృషి చేయడం జరుగుతుందన్నారు.

చమర్తి సురేష్ రాజును అభినందించిన నారా లోకేష్ : రాజంపేట పార్లమెంట్ పరిధిలోని మదనపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్నికల కో-ఆర్డినేటర్ గా వెళ్లి పార్టీ గెలుపులో తన వంతు భాగస్వామ్యం ఉన్నందున మంత్రి నారా లోకేష్ సురేష్ రాజు గారిని ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరు జిల్లా, ఉండవల్లి తన నివాసం నందు విద్యాశాఖ మరియు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను రాజంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన డీఎల్డీఓ లక్ష్మీపతి

విశాలాంధ్ర-పెద్దమండెం : మండలము లోని ఎన్ ఓ పల్లి గ్రామ సచివాలయం ను డి ఎల్ డి ఓ లక్ష్మి పతి మంగళవారం అసమికంగా తనిఖీ చెరారు, ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు పరిచిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వారము లో ఒకరోజు సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేచికొని సచివాలయం పరిధిలో ని వివిధ సమస్య లపై చర్చిలాని, గ్రామాలల్లో పారిశుధ్యం, పై ప్రతేక నిఘా ఏర్పాటు చేయాలనీ, త్రాగునీరు కాలుషతం కాకుండా చర్యలు తీసుకోవాలి ని ఆదేశం చారు. అనంతరం సచివాలయం సిబ్బంది ని శాఖలా వారీగా విచారణ నిర్వ హించి తాగు సలహాలు, సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి లు ఖాదర్ బాషా, ప్రసన్న లక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భవాని, సర్వేర్ రెడ్డెమ్మ, డిజిటల్ అసిస్టెంట్ సాయి, అగ్రికల్చర్ అసిస్టెంట్ మల్లికార్జున నాయుడు, వెలఫర్ అసిస్టెంట్ రమేష్, వేట్నరీ అసిస్టెంట్ భవ్య, ఏ ఎన్ ఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ వ్యతిరేక దినం

విశాలాంధ్ర -రాజంపేట: ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ వ్యతిరేక దినం భారత్ కు ఒక చీకటి అధ్యాయం లాంటిదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్స వం సందర్భంగా మంగళవారం రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడు తూ 1975 జూన్ 25న భారత ప్రజాస్వామ్యంలో ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన దినం అన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రజాస్వామ్య హక్కులకు భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ. ఈ ఎమెర్జెన్సీ దాదాపు 21 నెలల పాటు కొనసాగించారన్నారు. ఈ ఎమర్జెన్సీ 1977 మార్చి 21 వరకు అమల్లో ఉందని తెలిపారు. ఈ కాలంలో ప్రజాస్వామ్యవాదులెందరినో నాటి ప్రభుత్వం జైల్లో పెట్టించి ప్రజల ప్రాథమిక స్వేచ్ఛను కబళించి, వారి మానవ హక్కులను తుంగలో తొక్కి ప్రసార మాధ్యమాల గొంతు నొక్కడంతోపాటు రాజకీయ ప్రత్యర్థులను పాత్రికేయులను జైల్లలో ఉంచారన్నారు. తమ హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించే స్వేచ్ఛ కూడా లేకుండా చేసి దేశం పోలీసు రాజ్యంగా మార్చారని దుయ్యపట్టారు. నాటి దురాగతాలను నేటి తరానికి తెలియజేసి ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని చాటేందుకే జూన్ 25న ప్రజాస్వామికవా దులు 'ఎమెర్జెన్సీ వ్యతిరేక దినం'గా పాటిస్తున్నారు. ఎమెర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కు పాటు పడిన వారందరికీ జోహార్లు అని అన్నారు. కాంగ్రెస్ పాలకుల నిరంకుశత్వానికి 50 ఏళ్లు పూర్తయ్యాయని చెప్పారు. మన దేశ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత, ప్రజ ల కొరకు, ఏర్పడే ఏ ప్రభుత్వాలైన ప్రజలకు జవాబు తారీతనంతో వ్యవహరించాలన్నారు. దశాబ్దాలుగా కలిసిమెలిసి ఉన్నటువంటి తెలుగు ప్రజలను విభజిం చినటువంటి పాపానికి ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి తుడుచుపెట్టుకు పోయిందన్నారు. ప్రజాస్వా మ్యంలో జనరంజకమైన పాలనతో ప్రజల మనసును గెలిచే విధంగా పరిపాలన చేయకపోతే అప్పటి తల్లి కాంగ్రెస్ ఇప్పటి పిల్ల కాంగ్రెస్ కు పట్టిన గతే పడుతుం దన్న దాంట్లో ఏమాత్రం సందేహం లేదని తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ నర్సయ్య వ్యవహరించగా కార్యక్రమంలో హిందీ లెక్చరర్ పార్వతి, బిజెపి నాయకులు ఆదినారాయణ, రమణ, పత్తిపాటి నవీన్ కుమార్, ఓబులేసు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ, జీకే నాగరాజు బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని బైరాగుట్ట దగ్గర ఎస్సై హుస్సేన్ వాహనాల తనిఖీ నిర్వహించారు.సందర్భంగా రికార్డు లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహనదాలకు హెల్మెట్ లేక పోయినా, వాహన రికార్డు లేకపోయినా, వాహనాలకు సంబంధించి పత్రాలు సరిలేకపోయినా జరిమానా తప్పదని హెచ్చరించారు. అలాగే రోడ్డు మార్గంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని లేకపోతే ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని వాహనాలకు సూచించారు.10 రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు.

స్టాప్ డయేరియాపై ప్రజల్లో అవగాహన

విశాలాంధ్ర -కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ అవేర్నెస్ ప్రోగ్రాం సందర్భంగా రామరాజు పల్లి నీ సందర్శించి అక్కడి ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త లు తీసుకొన వలెనని, కాచి చల్లార్చిన నీటిని త్రాగవలేనని, పండ్లు మరియు కూరగాయలు కడిగిన తర్వాతనే వాడుకొనవలెనని తెలిపారు. చేతులు పరిశుభ్రత గురించి ప్రజలకు తెలియ జేయవలెనని వైద్య సిబ్బందికి చెప్పారు. ఈ ప్రోగ్రామునకు డాక్టర్ ఉబేదుల్లా, డాక్టర్ నిఖిత మరియు అలంకానుపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

న్యాయం చేయాలని

ఎంపీడీవోకు వాలంటీర్లు వినతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : తమకు న్యాయం చేయాలని మండలంలోని వాలంటీర్లు స్థానిక ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ గత నెలలో అన్ని చోట్ల గౌరవవేతనం అందించారని ఒక్క పోరుమామిళ్ల మండలంలోని సచివాలయాల్లో అందలేదని వారు వాపోయారు. ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తామని కనుక మా వేతనాలు చెల్లించేలా చూడాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి మీ వేతనాలు ఇచ్చేటట్లు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో చెప్పినట్లు వాలంటీర్లు పేర్కొన్నారు.

ఎన్నికలలో పోటీ అభ్యర్థులు తుది వ్యయ రిజిస్టర్లను సమర్పించాలి

- ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి నాగరాజు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు - 2024లో పోటీచేసిన అభ్యర్థులందరూ వారి తుది వ్యయ రిజిస్టర్ లను తప్పనిసరిగా సమర్పించాలని ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాల్‌లో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి నాగరాజు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్ తో కలిసి ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు మరియు అభ్యర్థుల ప్రతినిధులతో అభ్యర్థుల తుది వ్యయ రిజిస్టర్ లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ సహాయ సహకారాలతో ఎన్నికల వ్యయ పరిశీలన ప్రక్రియ సాఫీగా జరిగిందన్నారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు భారత ఎన్నికల సంఘం అన్నమయ్య జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులకు అభ్యర్థుల యొక్క తుది వ్యయ రిజిస్టర్‌లను ఏ విధంగా సమర్పించాలో అభ్యర్థులకు మరియు వారి ప్రతినిధులకు వివరించారు. తుది వ్యయ రిజిస్టర్‌లను సమర్పించకపోతే తర్వాత జరగబోయే పరిణామాల గురించి వారికి వివరించారు. ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా త్వరలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అన్నమయ్య జిల్లాకు రానున్న నేపథ్యంలో అభ్యర్థులు వారి తుది వ్యయ రిజిస్టర్ లను ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించి వారి దగ్గర నుంచి సంబంధిత సర్టిఫికెట్లను పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మరియు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన వ్యయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములపై టిడిపి నాయకుల దౌర్జన్యం మానుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ డిమాండ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమతం : బ్రహ్మంగారి మతం మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె రెవెన్యూ పొలం చీటీ పాయిలో పేదలు సాగులో ఉన్న ప్రభుత్వ భూములపై టిడిపి నాయకులు దౌర్జన్యం మానుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఆధ్వర్యంలో చీటీపాయిలో ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ స్థానిక పేదలు గత పది సంవత్సరాల నుంచి చీటీ పాయిలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వకపోగ పేదలు భూములను సాగు చేసుకుంటుంటే అడ్డుకుంటున్నారన్నారు. అదేవిధంగా మామిడి, చీని, మొక్కలను నాటు కున్న పేదల భూములలో చౌదరి వారి పల్లె టిడిపి నాయకులు కొంతమంది దౌర్జన్యంగా తొలగించారు. వెంటనే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములు స్థానిక నిరుపేదల కుటుంబాలకు మాత్రమే అర్హులు, కానీ చీటిపాయి లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపైన రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పేదలు ఒక ఎకరా సాగు చేయడానికి పోతే ట్రాక్టర్లు ఆపడం పోలీసుల చేత కేసులు నమోదు చేయించడం చేస్తున్నారని ఆయన వాపోయ్యారు. నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం మీద గంపెడ ఆశలతో ఉన్నా పేద వారి భూము సాగులోని వారికి పట్టాలు మంజూరు చేస్తారని ఎదురు చూస్తున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రభుత్వ భూములను కాపాడాలని అన్యకాంతమైన భూములను స్వాధీనం చేసుకోవాలని చట్టపరంగా స్థానిక పేదలకు భూ పంపిణీ చేసి వలసలు నివారించే పద్ధతిలో చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుబ్బమ్మ, గోవిందు, గండి సునీల్ కుమార్, వెంకటరామిరెడ్డి, నరసింహ, రాహుల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

చైర్ పర్సన్ మోపురి మేరి ఛాంబర్‌లో మాజీ ఎమ్మెల్యే ఫోటో



విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సాధారణ కౌన్సిలర్ సమావేశం ఏర్పాటు కాగా నగర పంచాయతీ చైర్పర్సన్ మోపురి మేరీ ఛాంబర్ లో కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి రవి రెడ్డి ఫోటో తొలగించకపోవడం శోచనీయం. సుమారు 20 రోజులు పైన కమలాపురం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కమలాపురం ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. మరోపక్క మాజీ ఎమ్మెల్యే చిత్రపటం దర్శనం ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఆ ఫోటోని తొలగించకుండా ఒక గుడ్డ కప్పి ఉంచడం దారుణమంటూ టిడిపి నాయకులు కార్యకర్తలు వాపోయారు.

కేసుల్లో పురోగతి సాధించండి.. జిల్లా ఎస్పీ క్రిష్ణారావు

విశాలాంధ్ర-రాయచోటి: నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ క్రిష్ణా రావు నిర్వహించారు. కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పురోగతి సాధించి పరిష్కరించాలి. కోర్ట్ లో స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా కేసుల లోని నిందితులకు తగిన శిక్షపడేలా కృషి చెయ్యాలన్నారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేసి చట్ట వ్యతిరేక/అసాంఘీక కార్యక్రమాలను కట్టడి చెయ్యాలన్నారు. జిల్లా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ప్రత్యేకించి పలు కేసులు, గ్రేవ్ కేసులు, పి.డి యాక్టు,ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత కొత్త చట్టాలపై భారతీయ న్యాయ సంస్థ , భారతీయ నాగరిక సురక్ష సమితి వంటి వాటిపై పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లో పరిధిలో పలు కేసులను సమీక్షించి, తీవ్ర నేరాలతో వున్న కేసుల దర్యాప్తు వివరాలు, కోర్ట్ లో చార్జిషీట్ ధాఖలు, ప్రస్తుతం కోర్టులో ట్రయల్ ఏ దశలో ఉన్నాయి వంటి వివరాలు అడిగి తెలుసుకొని, సంబంధిత సీడీ ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కోర్ట్ లో స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా కేసుల లోని నిందితులకు తగిన శిక్షపడే విధంగా చూడాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. తీవ్ర నేరాల కేసుల లోని వారిపై నిరంతర నిఘా ఉంచి, యాక్టీవ్ గా ఉన్న వారిని బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. హత్య, రేప్, పోక్సో, ప్రాపర్టీ, గంజాయి మున్నగు గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, ముద్దాయిలు అరెస్టులపై సర్కిల్ వారీగా పోలీసు అధికారులను ఆరా తీసి, అపరిష్కృతంగా ఉన్న గ్రేవ్ కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పురోగతి సాధించి పరిష్కరించాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు.కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలనీ, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చూడాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు అధికారులు నేరం చేసిన వ్యక్తిని గుర్తించి, వెంటనే అరెస్టు చేయాలి. తరచుగా దొంగతనాలు, దారి దోపిడీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సంబంధిత యస్ డి పిఓ లు ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. పోక్సో కేసులకు సంబంధించిన ముద్దాయిలను కేసు నమోదు చేసిన వెంటనే అరెస్టు చేయాలి, ఎట్టి పరిస్థితులలో కూడా పెండింగ్ ఉండరాదు. యస్ డి పిఓ లు ప్రతి వారంలో ఒకరోజు తమ సబ్ డివిజన్ పరిధిలోని పోక్సో కేసుల స్థితిగతులపై సమీక్ష చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి చలానాలు విధిస్తూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, రాత్రి గస్తీ పెంచి ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా ఉంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, చోరీ సొత్తు రికవరీ పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని, వారి సమస్యలను ఓపికగా విని, చట్ట పరిధిలో న్యాయం చేయాలని, ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకం కలిగే విధంగా సేవలు అందించాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశం లో జిల్లా అదనపు జిల్లా ఎస్పీ డాక్టర్ వి.బి రాజ్ కమల్, డిఎస్పీలు,ఏఆర్ డిఎస్పీ, సీఐలు,యస్ఐ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పీహెచ్‌డీ ప్రవేశ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఏపీఆర్సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు పీహెచ్డీ ప్రవేశాల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. మంగళవారం జరిగిన మ్యాథమెటిక్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. వైవియుతోపాటు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల సబ్జెక్ట్ నిపుణులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ , రిజిస్ట్రార్ ఆచార్య వై. పి వెంకటసుబ్బయ్య ఇంటర్వ్యూలు జరిగే తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వై వి యు ప్రవేశాల సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ 26 వ తేదీన గణితం కొనసాగుతుందని 27 తేదీన సైకాలజీ సబ్జెక్టుకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

చైతన్య రెడ్డిని కలిసిన ఏపీ స్ట్రగుల్ కమిటీ

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డిని ఆంధ్రప్రదేశ్ నర్సస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ గగ్గుటూరు. కమాల్ బి ఆధ్వర్యంలో కలిసి కాంట్రాక్టు స్టాఫ్ నర్సస్ సమస్యల పై వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నర్సింగ్ అధికారులు సుధా రాణి, అశ్విని, రాజేశ్వరి, అనిత, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.అందరికోసం మనము అనే నినాదంతో కాంట్రాక్టు నర్సింగ్ అధికారుల భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ నర్సస్ స్ట్రగుల్ టీం సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నాం. ఇదే స్ఫూర్తి తో మిగిలిన వాళ్ళు కూడా స్థానిక నియోజక వర్గ ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించాలని కోరుతున్నాం.

వైసీపీ పాలన అక్రమాలపై సమగ్ర విచారణ :ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ముందున మంగళవారం నగర చైర్ పర్సన్ మోపురి మేరి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరయ్యారు అనంతరం సమావేశం ప్రారంభం లో నే గతంలో జరిగిన అభివృద్ధి పనులపై కౌన్సిలర్లు ప్రస్తావించారు. గత ప్రభుత్వ నగర పంచాయతీ పరిధిలో జరిగిన పనులలో చాలా అవకతవకలు ఉన్నాయని టిడిపి వార్డు కౌన్సిలర్ బాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు గత ప్రభుత్వ పాలనలో నగర పంచాయతీలో జరిగిన అక్రమాలు అవినీతి పై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి అందుకు బాధితులేనా వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో ఎవరిని ఉపేక్షించేది లేదని స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. నగర పంచాయతీలో జరిగిన పనులలో నాణ్యత పై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలని సమావేశంలో కోరారు సమావేశంలో ప్రవేశపెట్టిన అ జెండాలోని అంశాలను పక్కన పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే సూచించారు అంతకుముందే నగర పంచాయతీ చైర్మన్ మోపురి మేరీ నగర వైస్ చైర్మన్ లు మారుజోళ్ల శ్రీనివాసులు రెడ్డి మహమ్మద్ సాదిక్ వార్డ్ కౌన్సిలర్లు ఎమ్మెల్యేకి పుష్పగుచ్చాలు శాలబాలతో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గత టిడిపి పనులు తన తండ్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కమలాపురం పంచాయతీకి భూగర్భ డ్రైనేజీ మంజూరు చేయించి జరిగిందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ ద్వారా మంచినీటికి పైప్లైన్లు అనుసంధానంగా ఉండడంతో పైపులైన్లకు లీకేజీలు తో నగర పంచాయతీ లోని ప్రజలు త్రాగునీరు కలుషితం కావడం అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నగర పంచాయతీ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు డ్రైనేజ్ నిలువ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి జిల్లా మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహమ్మద్ ఖాన్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం ఉదయం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో డయేరియా వచ్చే ప్రమాదం ఉంది సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచినీటి సరఫరాలో నాణ్యతను పరిశీలించాలన్నారు. ఆయా గ్రామపంచాయతీల పరిధిలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా స్థానికులలో చైతన్యం తీసుకురావాలన్నారు. మంచి నీటి పైపుల లీకేజీని అరికట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ఓపెన్ డ్రైనేజీ వద్ద నీరు పొంగడం వలన మంచినీటి పైపుల్లో కల్తీ అయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంపిడిఓ కె.వి సుబ్రమణ్యం, ఇఓ పిఆర్డి సిహెచ్ నాగార్జున రావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు స్థానిక సంస్థలు అడ్డంకి కారాదు

మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్లా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మునిసిపల్ నగరాలలో కానీ, గ్రామాలలో కానీ కొన్ని అభివృద్ధి పనులు చెయ్యాలంటే వాటి తీర్మానాలు అవసరం అవుతాయి కావున స్థానిక సంస్థలలో పాలకవర్గాలు ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉండడం వల్ల అభివృద్ధి పనులకు ఆటంకాలు ఉంటాయి కాబట్టి ఇటువంటి పరిస్థితులను రానివ్వకూడదు. కావున అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థలు కూడా సహకరించాలని మాజీ డిప్యూటీ మేయర్ అన్నారు. ఈరోజు కడపలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో అప్రజాస్వామికంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినవి కాబట్టి అభివృద్ధికి ఆటంకం కలగకూడదు కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకుని విచక్షణాధికారాన్ని ఉపయోగించి స్థానిక సంస్థల పాలకవర్గాలను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించడం సమంజసంగా ఉంటుందని అరిపుల్లా అన్నారు.

ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి :ఆవాజ్ కమిటీ

విశాలాంధ్ర -బద్వేలు : మహబూబ్ నగర్ వీధి లో ఉన్న ప్రభుత్వ ఉర్దూ హై స్కూల్ ఆవరణం నందు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని నిరసన తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి. చాంద్ బాషా, బద్వేల్ పట్టణ ఆవాజ్ అధ్యక్షులు, ఎస్.ఏ.సత్తార్, బద్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఎస్, మహబూబ్ బాషా, లు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల జనాభా కలిగి ఉన్న ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాల నుండి బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని అధికారులు ప్రజాప్రతినిధులు అనేక దఫాలుగా చెప్పిన ప్రయోజనం లేదన్నారు. డీఈఓ ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులు ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఎస్. మస్తాన్,కేబి,రసూల్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి

విశాలాంధ్ర– పీలేరు : ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేను పాటించాలని డాక్టర్ కార్తీక్ కుమార్ అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవం ను పురస్కరించుకొని డాక్టర్ కార్తీక్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీని రేగళ్ళ గ్రామం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెల నుండి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇప్పటి నుండే పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండి మలేరియా, డెంగ్యూలాంటి దోమ కాటుతో వచ్చే వ్యాధులు, నీరు, ఆహారం కలుషితం వలన వచ్చే నీళ్ల విరోచనాలు మొదలైన వ్యాధులు గురించి ప్రజలు అవగాహనా కల్పించాలన్నారు. దోమలు అవాసాలు నీటి నిలువలు కనుక నీటి నిల్వలు లేకుండ చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం వారం ఫ్రైడే డ్రైడేను పాటించాలి. దోమ కాటుకు గురి కాకుండా పడుకొనే సమయంలో దోమ తెరలు వాడుకోవాలి. సచివాలయం సిబ్బంది సహాయం తీసుకొని ఓవర్ హెడ్ ట్యాంక్ 15 రోజులు కు ఒకసారి క్లీన్ చేయించు కోవాలి, అలాగే నీటిని క్లోరినేషన్ చేయించుకోవాలి, యూనిట్ అధికారి విద్య సాగర్ మాట్లాడుతూ అవసరం అయినా చోట, హాస్టల్ స్ నందు దోమలు నివారణకు స్ప్రేయింగ్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శైలజ,సీ హెచ్ ఓ జయలక్ష్మి, హెచ్ ఇ ఉషారాణి, సూపర్వైసొర్స్ రమాదేవి, చిన్నప్ప, ఆరోగ్య కార్యకర్తలు, పి హెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బద్వేలులో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పిఆర్సీ విషయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 12వ పిఆర్సీ అమలులో సైతం కమిషన్ ను నియమించి కాలయాపన చేశారే తప్ప, విధివిధానాలను రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. వైసిపి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించి, ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక ప్రయోజనాలను పూర్తిగా అడ్డుకుందని ఆరోపించారు. 12వ పిఆర్సీ కమిషన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ కమిషన్ బాధ్యతలకు రాజీనామా చేసినందున పిఆర్సీ అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని తెలిపారు. జాప్యం కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు నష్టపోకుండా తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరారు. గత ప్రభుత్వ విధానాల ఫలితంగా 11వ పిఆర్సీలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని12వ పిఆర్సీలో మెరుగైన ఫిట్మెంట్ ప్రకటించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించకుండా తీవ్ర వేధింపులకు గురిచేసిందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీ మేరకు 11వ పిఆర్సీ బకాయిలు, కరువు భత్యం బకాయిలు, ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తూ వైసిపి ప్రభుత్వం అమలు చేసిన జీవో 117 ను రద్దు చేస్తామని గత ఎన్నికలకు ముందు ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు తక్షణం జీవో 117 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో గత ప్రభుత్వం జీవో 117 ను అమలు చేసి ప్రాథమిక విద్యకు పాడె కట్టిందని విమర్శించారు. 3, 4, 5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా వేలాదిగా ప్రాథమిక పాఠశాలలో మూతపడ్డాయని ఆరోపించారు. ప్రభుత్వపాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగుమాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. బోధనకు ఆటంకం కలగజేసే వివిధ రకాల యాప్లను రద్దుచేసి, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రధానోపాధ్యాయుని, వ్యాయామోపాధ్యాయుని పోస్టులను మంజూరు చేయాలన్నారు. 1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యమాల సందర్భంగా గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎన్.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎల్లమ్మతల్లి తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని చెన్నంశెట్టి పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట రోజు నుండి దాదాపు పూజలందుకొని ఏరువాకకు తిరుణాల మహోత్సవంలో భాగంగా మూడు రోజులపాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్నం చిన్నం శెట్టిపల్లి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. సోమవారం రాత్రి శ్రీ ఎల్లమ్మతల్లి మూలవిరాట్ ప్రత్యేకంగా అలంకరించిన గుర్రాల రథంలో ఊరంతా గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో 10 చాందిని బండ్లను డీజే సౌండ్ లతో కట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రేక్షకుల కాలక్షేపానికి ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం అమ్మవారికి బోనాలు క్రమాన్ని ఏర్పాటు చేసి విందును ఏర్పాటు చేశారు. దీంతో శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల ముగిసింది.

డయేరియాపై అప్రమత్తత అవసరం

డా.పెన్నా సాగర్ వెల్లడి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సీజనల్ వ్యాధులలో డయేరి యాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పెన్నా సాగర్ వెల్లడించారు. వర్షాకాలం ప్రభావంతో నీరు కలుషితమవుతుందని దీని వలన ప్రజలు డయేరియాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని దీనిపైన సామాజిక కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె సూచించారు. కడప నగర పరిధిలోని భగత్సింగ్ నగర్లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ దేవాలయాలు సంబంధించిన మత పెద్దలతో సచివాలయం 15,16,17,18 సచివాలయాలలోని ఆరోగ్యశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు కలుషితమవుతుందని దీనిపై ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించే విధంగా వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వర్షాల ప్రభావంతో మురుగునీరు ఎక్కువ చేరుతోందని ఈ మురుగునీటిలో దోమలు, క్రిమికీటకాలు చేరి ప్రజలకు హాని చేస్తాయన్నారు. అదే విధంగా నీటిలో క్రిమికీటకాలు, విషసర్పాలు, ఓవర్హెడ్ ట్యాంకులలో కోతులు తదితర జంతువులు నీటిలో పడే ప్రమాదం ఉందని వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన చర్యలు తీసుకుంటే ప్రజలను డయేరియాకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీఎంఆర్పల్లె రాములుగుడి ఇన్చార్జి, మాజీ ఉపసర్పంచ్ మధుసూదన్ యాదవ్, సచివాలయ 17వ డివిజన్ ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలు వైష్ణవి, మేరీ, సిసింద్రీ, శైలజ, లక్ష్మీదేవి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం

40శాతం సబ్సిడీతో విత్తనాలు- ఆర్బీకేల్లో ఎరువులు: విశాలాంధ్రతో ఏఓ శ్రీకాంత్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో ఈ ఏడాది అధికంగా వర్షాలు కురిసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన కారణంగా ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు సాధారణం కంటే పెరిగే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ గత మే మాసంలో 50ఎంఎం వర్షపాతం నమోదైందన్నారు. జూన్‌లో 90ఎంఎం కురవాల్సి ఉండగా 96 ఎంఎం వర్ష పాతం నమోదైందని వివరించారు. రైతులు ప్రస్తుతం మినుముపంట సాగులో నిమగ్నమ య్యారని ఈ మారు మండల వ్యాప్తంగా 246 హెక్టార్లలో మినుము పంట సాధారణ సాగు కాగా 410 హెక్టార్లలో సాగైనట్లు వివరించారు. అలాగే పత్తిపంట 2వేల ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే కంది 170 హెక్టార్లు, పెసర 8, వరి 410 హెక్టార్లలో సాగవుతుం దని అంచనా వేశామన్నారు. ఆ మేరకు ప్రభుత్వం 30 క్వింటాళ్ల కందులు, 35 క్వింటాళ్ల మినుములు, ఒక క్వింటా పెసలు, 40శాతం సబ్సిడీతో ప్రభుత్వం పంపిణీకి సిద్ధం చేసిందని వివరించారు. అవసరమైన రైతులు తమ ఆధార్‌కార్డు జిరాక్స్ పత్రంతో రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచిం చారు. కందులు క్వింటా రూ.13980 మొత్తం ధర కాగా ఇందులో సబ్సిడీ రూ.4194 పోను రూ.9786 రైతులు చెల్లించాలని, మినుములు రూ.14వేలు కాగా రూ.4200 సబ్సిడీ పోను 9800 అలాగే పెసర రూ.13వేలు కాగా సబ్సిడీ రూ.3900 పోను రైతులు రూ.9100 చెల్లించాల్సి ఉందన్నారు. పంటలకు అవసరమైన ఎరువులు కూడా ఆర్బీకేల్లో సిద్ధంగా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ రేణుక కూడా పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై సీఎంతో చర్చలు

మైదుకూరు శాసనసభ్యులు పుట్టా

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మైదుకూరు నియోజకవర్గం లో అన్ని మం డలాలు అభివృద్ధికి చేసే విధం గా ప్రజా సమస్యలు పరిష్కారం పై నియోజకవర్గ అభివృద్ధి పైన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు తో నియోజకవర్గ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు కడప జిల్లా మైదుకూరు నియోజక వర్గంలోనే ఉన్న అన్ని మండలాలు గ్రామ సమస్యలు పరిష్కరించే విధంగా తనకు అవకాశం కల్పించాలని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా గ్రామీణ ప్రాంతాలు రోడ్లు తాగునీటి సమస్యలు డ్రైనేజ్ స్మశాన వాటిక లకు దారి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని తను నూతనంగా ఎంపికైన శాసనసభ్యులుగా ప్రజలు రుణం తీర్చుకునే విధంగా చూడాలని రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని ఆయనకు హామీ ఇచ్చారు మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందే విధంగా తన కృషి చేస్తానని రాష్ట్ర ముఖ్య మంత్రిగా మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి కి శ్రీకారాని కి కృషి చేస్తామని పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయానికి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లుగా పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు జరగబోయే రోజుల్లో నియోజకవర్గంలో అన్ని మండలాలు అన్ని గ్రామాలు అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన తెలిపారు.

టెట్ పరీక్షను మళ్ళీ నిర్వహించడంపై హర్షం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టెట్ పరీక్ష మళ్లీ నిర్వహిస్తామని గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రకటించడం పట్ల ఎస్టీయుఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ నిర్వహిస్తామని మాట ఇచ్చి 16347 ఉపాధ్యాయ పోస్టులు నియామకానికి ఆంధ్ర ప్రదేశ్ మంత్రిమండలి ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేశారు.నిరుద్యోగులు పట్ల ప్రభుత్వ వైఖరిని ప్రశంసిస్తూ మరల టెట్ పరీక్షను మెగా డీఎస్సీకి ముందే నిర్వహిస్తామనడం చాలా ఆనందకరమన్నారు. అలాగే అభ్యర్థుల వయసు విషయంలో సడలింపు ఇస్తే బాగుంటుందని రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.

ఏ అధికారంతో అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నావు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీలో లేని నీవు ఏ అధికారంతో అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నా వని టీడీపీ నాయకు లు నల్ల బోతుల నాగరాజు, కామిశెట్టి బాబులు పేర్కొన్నారు. నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో నల్లబోతుల నాగరాజు, కామిశెట్టి బాబులు మాట్లాడుతూ జరిగిన శాసన సభ ఎన్నికలలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మరియు వారి అనుచరవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేశారన్నారు. ప్రవీణ్‌రెడ్డి సొంత గ్రామం అయిన కోగటంలో కూడ వైఎస్సార్ సీపీ అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరిన నీవు ఏ అధికారంతో అధికారులను బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం చేస్తున్నావని అన్నారు. టీడీపీ పార్టీకి మేలు చేసే వారికే ప్రాధాన్యత కల్పిస్తాం అని ముఖ్యమంత్రి చంద్ర బాబు పేర్కొన్నారని, టీడీపీకి ద్రోహం చేసే వారిని పార్టీకి దూరంగా ఉంచాలని పార్టీ అధిష్ఠానం పేర్కొందని అన్నా రు. మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య మాట్లాడుతూ తన వార్డులోని 96వ బూత్‌లో టీడీపీ ఏజెంట్లకు సైతం వైసీపీకి ఓట్లు పడేలా చూడాలని ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారని ఆదేశాలతో సహ తమ దగ్గర ఉన్నా యన్నారు. ప్రొద్దుటూరుకు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఇక్కడ ఇంచార్జ్‌లు ఎవరూ లేరన్నారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి పార్టీకి చేసిన ద్రోహం టీడీపీ అధిష్ఠానానికి తెలిసిందని అలాంటి వారికి పార్టీలో స్థానం లేదని పార్టీలోని పెద్దలు పేర్కొన్నారని అన్నా రు. ఈ సమావేశంలో నారాయణ, సత్యనారాయణ, బాలు పాల్గొన్నారు.

సురేష్ నాయుడును సత్కరించిన ఈఓ శంకర్ బాలాజి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణం లోని పీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడును ఈఓ శంకర్ బాలాజి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనకు పూల మాల వేసి అభినందనలు తెలిపారు.

డ్రిప్ పరికరాల అపహరణ

విశాలాంధ్ర-లింగాల: డ్రిప్ పరికరాలను అపహరించిన సంఘటన లింగాలలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. తోటలో గట్టుపై ఉంచిన డ్రిప్ లాడర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారని రైతు మల్లేల ఆనందమోహన్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఏపీఎంఐపి ద్వారా రాయితీపై రెండెకరాలకు సరిపడు డ్రిప్ పరికరాలను కొనుగోలు చేశానన్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు లాడర్‌ను ఎత్తుకెళ్లడంతో ప్రస్తుతం పంట సాగు చేసుకోవాలంటే ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అధికారులు రాయితీపై మళ్లీ డ్రిప్ పరికరాలు అందించాలని కోరారు.



ప్రజలకు నిత్యవసర వస్తువులు పక్కాగా పంపిణీ చేయాలి

– అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి: జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువులు పక్కాగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డీవోలు, తహసిల్దార్ లతో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలన్నారు. గోడౌన్ ల నుంచి రేషన్ షాపులకు సరుకు రవాణా వేగవంతంగా పూర్తి చేసి జులై 1వ తేదీ నుంచి సరుకుల పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. రేషన్ షాప్ డీలర్లు ఖాళీగా ఉన్నట్లయితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని సరుకులు పంపిణీ చేపట్టాలన్నారు. ఎండియు వాహనాల డ్రైవర్లు మరియు ఆపరేటర్ పోస్టులు ఖాళీలు ఉన్నట్లయితే ఇవి కూడా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని సరుకుల పంపిణీకి ఆటంకం లేకుండా పంపిణీ శాతాన్ని పెంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు.

పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనందున అవసరమైన విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్ వంటి సర్టిఫికెట్ల జారీ పెండింగ్ లేకుండా వెంటనే జారీ చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలను వేగవంతం చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి సదుపాయం కల్పించాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి వరకూ ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రఘురాం, డ్వామా పిడి మద్దిలేటి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.